# వీక్షణం

## సాహితీ గవాక్షం

## వీక్షణం-59వ సమావేశం

శ్రీ కిరణ్‌ప్రభగారి గృహమునందు జరిగినది. ముందుగా ఏతెంచిన సభ్యుల పరిచయవాక్యాలు చెప్పటం జరిగింది. వచ్చిన సభ్యులందరు వీక్షణానికి నిజంగా సాహితీ గవాక్షాలే.

శ్రీయుత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసారు.

అధ్యక్షులుగా *సభని* కృష్ణమోహన్ గారు *నిర్వహించారు.*

కిరణ్‌ప్రభగారు చిలకమర్తి లక్ష్మి నరసింహంగారి జీవితం గురించి, ఆయన సాహితీప్రియులకు ఇచ్చిన స్ఫూర్తి గురించి వివరించారు.

భరతఖండంబు చక్కని పాడి ఆవు అని నుడివిన మహాకవి. *1807* నుండి *1906* వరకు ఉన్న సాహితీమూర్తి. విశ్వనాథ సత్యనారాయణ సమకాలీకులు.

రాజమండ్రిలో దళితుల పాఠశాల స్థాపించారు. అనాధ శవ సంస్కరణ చేపట్టారు. అంధత్వం వుండి సాహిత్యాన్ని అలవోకగా చెప్పగలగిన పిపాసి. *75* సంవత్సరాల వయస్సులో ఆత్మకథ వ్రాసారు. విక్టోరియా మహారాణి జయంతి ఉత్సవంలో ఆశువుగా పద్యాలు చెప్పేవారు.

*1909*లో గయోపాఖ్యానం నాటకం చాలా ప్రసిద్ధి. *75* సంవత్సరాల వయస్సులో చార్లిచాప్లిన్ జీవితం గురించి, గణపతి నవల గురించి అందులో విశ్లేషించిన సాంఘిక దురాచారాలు ప్రతిఘటించాల్సిన ఆవశ్యకత గురించి విశ్లేషించారు.

శ్రీ జొన్నవిత్తుల గారు వీక్షణం సాహితీప్రియులకు శుభాభినందనలు తెలియజేసారు.

సాహిత్యంలో శిఖరాలకు చేరాలంటే ప్రజాకర్షణ చాలా అవసరం. కందుకూరి వీరేశలింగంగారి సంఘసంస్కరణ గురించి ప్రస్తావించారు. సాహిత్యమనేది అప్పటి సమాజ పరిస్థితులపై ఆధారపడుతుందని, తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది కవులు ఉద్భవించారని చెప్పారు. వాగ్గేయకారులుగాని, ఆధునిక కవులుగాని ప్రచార ఆవశ్యకత వుందని చెప్పారు.



తను వ్రాసిన సింగరేణి శతకము, బతుకమ్మశతకం గురించి ప్రస్తావించారు. కూచిపూడి శతకం గురించి ప్రస్తావించారు. తెలంగాణా ఉద్యమంలో శతకాల ప్రాశస్త్యం గురించి వివరించారు. తెలంగాణాలో సింగరేణి గనుల ప్రాముఖ్యత గురించి,

దోపిడి గురించి వివరించారు.

సింగరేణి అనే మకుటంతో అనేక రాజకీయ సాంఘిక, మానవీయ, జీవిత సత్యాలు ఎన్నో తన పద్యాలలో ప్రస్తావించారు.

తెలంగాణా ఉద్యమం ఆవశ్యకత గురించి వివరించారు. ఈ శతకాన్ని శనికి అంకితమిచ్చారు.

"బతుకమ్మ శతకం" వ్రాయటానికి గల కారణాలు వివరించారు.

*2014*లో రామప్ప శతకం వ్రాసారు. తెలంగాణాలోని ప్రాచీన కవులచే ఆవిష్కరింపచేసారు.

కూచిపూడి శతకంలో లావణ్యం, లలిత మోహన శృంగార భావాలను పదిలపరిచారు.

తేటగీతి, ఆటవెలది రూపంలో పద్యాలు వీనుల విందుగా, నవరసభరితంగా రంజింపచేసాయి.

చివరగా శారదగారి క్విజ్ అత్యంత ఉత్సాహంతో సాగింది.

*పొట్లూరి ఛాయాదేవి*

